# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

బుధవారం 20.05.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


## ప్రభుత్వ ఉద్యోగాలకు.. వయో పరిమితి పెంపు

**జనరల్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 34 నుంచి 44 ఏళ్లకు పెంచిన సర్కారు**

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 49 ఏళ్లు.. దివ్యాంగులకు 54 ఏళ్లు**

**ఏడాది పాటు జరిగే నియామకాలకు ఈ పెంపు వర్తింపు**



**హైదరాబాద్, మే 19:** రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం కాస్త ఊరట కల్పించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో నియామకాల కోసం ఉన్న గరిష్ఠ వయోపరిమితిని పదేళ్లు పెంచింది. గతంలో పెంచిన వయో పరిమితి గడువు ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగిసిన నేపథ్యంలో... తాజాగా మళ్లీ పెంచుతూ మంగళ వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది పాటు ప్రభుత్వం చేపట్టే ప్రత్యక్ష నియామకాలకు ఈ పెంపు వర్తిస్తుందని తెలిపింది. దీని ప్రకా రం జనరల్ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్ల నుంచి 44 ఏళ్లకు పెరుగుతుంది. 'తెలంగాణ స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్' లోని 12వ నిబంధన ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 5 ఏళ్లు, దివ్యాంగులకు పదేళ్లు వయోపరిమితి సడలింపు ఉంటుంది. ఈ మేరకు ప్రస్తుతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 49 ఏళ్లు, దివ్యాంగులకు 54 ఏళ్లు గరిష్ఠ వయో పరిమితి వర్తిస్తుంది. పోలీసు, ఎక్సైజ్, అగ్నిమాపక, జైళ్లు, అటవీ శాఖ తదితర యూనిఫాం సర్వీసుల్లోని ఉద్యోగాలకు ఈ వయోపరిమితి పెంపు వర్తించదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం 2024 ఫిబ్రవరి 8న వయోపరిమితిని పెంచింది. ఆ గడువు ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగిసింది. ఇటీవల శాసనసభ, మండలి విప్‌లు సీఎం రేవంత్‌ను కలిసి ఉద్యోగాలకు వయో పరిమితిని పెంచాలని కోరారు. ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్ కూడా డిప్యూటీ సీఎం భట్టిని కలిసి ఇదే విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంది.

# భానుడి భగ భగ

## దేశవ్యాప్తంగా అధిక ఉష్ణోగ్రతలు..48 డిగ్రీలకు చేరిక



దేశం ఎండ వేడిమితో అట్టుడుకుతోంది. అనేక ప్రాంతాల్లో గతంలో ఎప్పుడూ లేని ఎండలు నమోదవుతున్నాయి. అనేక ప్రాంతాల్లో గరిష్టంగా 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇది అత్యంత ప్రమాదకర స్థాయి. దేశ రాజధాని ఢిల్లీతోపాటు మహారాష్ట్రలోని విదర్భలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రజలు ఈ ఎండ వేడిమికి తట్టుకోలేక అల్లాడిపోతు న్నారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగి, వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. మహారాష్ట్రలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయి. విదర్భ, అమరావతి పట్టణాల్లో 46.8 డిగ్రీలు, వార్ధాలో 46.5 డిగ్రీలు, అకోలాలో 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇతర పట్టణాల్లో కూడా ఇదే స్థాయిలో టెంపరేచర్ పెరుగుతోంది. మహారాష్ట్ర, ఢిల్లీలాంటి చోట్ల ఇప్పుడప్పుడే ఎండలు తగ్గే అవకాశం లేదని ఐఎండీ హెచ్చరించింది. అనేక ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు చేరే అవకాశం ఉందని తెలిపింది. ఈ ప్రాంతంలో ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.ఢిల్లీలో ఉష్ణోగ్రతలతో పాటు వాయు కాలుష్యం కూడా కలవరపెడుతోంది. ఈ వారం అంతా నార్త్ ఇండియా, సెంట్రల్ ఇండియా, వెస్టర్న్ ఇండియాలలో ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. భారీ ఎండల నేపథ్యంలో ఐఎండీ.. ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, ఎండ ప్రభావానికి గురి కాకుండా చూసుకోవాలని, ఇండ్లలోనే ఉంటూ తగినన్ని నీళ్లు తాగాలి, ముఖ్యంగా పగటి పూట బయటకు వెళ్లొద్దని సూచించింది.

# వైభవ్ ఊచకోత

### బలైన లక్నో.. పంజాబ్‌ను కిందకు నెట్టేసిన రాజస్థాన్

**చావోరేవో పోరులో వైభవ్ సూర్యవంశీ(93) ఊచకోతకు లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు బలయ్యారు. వైభవ్ విధ్వంసంతో ప్లే ఆఫ్స్ చివరి బెర్తుపై కన్నేసిన రాజస్థాన్ రాయల్స్‌కు కీలకమైన రెండు పాయింట్లు వచ్చాయి.**



2

### ఫాల్టా ఉప ఎన్నికలో

# మమతా బెనర్జీకి షాక్

**పోటీ నుంచి తప్పుకొన్న టీఎంసీ అభ్యర్థి జహంగీర్**

పశ్చిమ బెంగాల్‌లోని, ఫాల్టా నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీ అభ్యర్థి జహంగిర్ ఖాన్ తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఎన్నిక జరగడానికి రెండు రోజుల ముందు పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. ఇది టీఎంసీ పార్టీకి భారీ ఎదురుదెబ్బగానే చెప్పాలి. సౌత్ 24 పరగణాస్ జిల్లాలోని ఫాల్టా అసెంబ్లీ నియోజక వర్గానికి ఈ నెల 21న ఉప ఎన్నిక జరగాల్సి ఉంది.నిజానికి ఇక్కడ గత నెలలోనే ఇతర నియోజకవర్గాలతో కలిపి ఎన్నిక నిర్వహించారు. అయితే, ఎన్నిక జరిగిన రోజు ఇక్కడ ఘర్షణలు, అల్లర్లు జరిగాయి. ఇదే సమయంలో ఈవీఎంలు సరిగ్గా పని చేయలేదు. ఈవీఎంల పనితీరుపైనా విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో అప్పుడు జరిగిన ఎన్నికను ఈసీ రద్దు చేసింది. ఈ నెల 21, గురువారం తిరిగి ఇక్కడ ఉప ఎన్నిక నిర్వహించనుంది. నియోజకవర్గంలోని 285 పోలింగ్ బూత్‌లలో ఉప ఎన్నిక జరుగుతుంది. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఎన్నిక జరగనుంది. గతంలోలాగా ఈసారి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.ఈ ఎన్నికల్లో బీజేపీ నుంచి దేవాన్ను పాండా, కాంగ్రెస్ నుంచి అబ్దుల్ రజాక్ మొల్లా, సీపీఎం నుంచి శంభు నాథ్ కుర్మి ప్రధానంగా పోటీ పడుతున్నారు. టీఎంసీ నుంచి నామినేషన్ వేసిన జహంగిర్ ఖాన్ పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జహంగిర్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల



పరిరక్షణ కోసమే పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు వెల్లడించాడు. "నేను ఫాల్టా నియోజకవర్గపు బిడ్డను. ఫాల్టా ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటూ అభివృద్ధి చెందాలి. ఫాల్టా అభివృద్ధికి మన సీఎం సువేందు అధికారి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించారు. అందుకే మన నియోజకవర్గం అభివృద్ధి కోసం పోటీ నుంచి తప్పుకొంటున్నా" అంటూ జహంగిర్ ప్రకటించారు.

## పబ్లిక్ ప్లేసుల నుంచి వీధి కుక్కలను తరలించాల్సిందే

**సుప్రీంకోర్టు స్పష్టం**

వీధి కుక్కలను పబ్లిక్ ప్లేసెస్ నుంచి తొలగించాల్సిందే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో గతంలో జారీ చేసిన మార్గదర్శకాలను సవరించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై నవంబర్ 2025లో వెల్లడించిన తీర్పులో మార్పులు చేయబోమని సోమవారం సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎన్వీ అంజారియా, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం తాజాగా ఈ అంశంపై కీలక నిర్ణయం తీసుకుంది.వీధి కుక్కల నియంత్రణ విషయంలో గత ఏడాది జారీ చేసిన మార్గదర్శకాలను సవరించాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన కోర్టు.. నాటి మార్గదర్శకాలను సవరించలేమని తేల్చిచెప్పింది. అంతే కాదు.. అప్పటి మార్గదర్శకాలు సరిగ్గా అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వాలపై అసంతృప్తి వ్యక్తం చేసింది. గత ఏడాది వెల్లడించిన సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. జంతు సంరక్షణ విషయంలో యానిమల్ వెల్ఫేర్ బోర్డు సూచించిన మార్గదర్శకాలను అమలు చేయాలి. హాస్పిటల్స్, స్కూల్స్, కాలేజీలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రదేశాల నుంచి వీధి కుక్కలను తరలించాలి. సమీప ప్రాంతాల్లో వీధి కుక్కలు ఉండకుండా చూడాలి. ప్రమాదకరమైన లేదా జబ్బు పడిన కుక్కలను చంపేందుకు కూడా కోర్టు అంగీకరించింది. అవసరమైతే అలాంటి కుక్కల్ని కారుణ్య మరణం కింద చంపొచ్చని సూచించింది. వీధి కుక్కల సంతానాన్ని నియంత్రించాలి. అలాగే, వ్యాక్సినేషన్ నిర్వహించాలి. ఇదే సమయంలో వాటికి అవసరమైన షెల్టర్ సదుపాయాన్ని ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలి. ప్రతి నగరంలో వీధికుక్కలకు సంబంధించి స్టెరిలైజేషన్, వ్యాక్సిన్ సెంటర్లు, షెల్టర్లు తప్పనిసరిగా ఉండాలి.



యాంటీ రేబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలి.వీధి కుక్కలతోపాటు ఇతర పశువుల కోసం గోశాలలు కూడా ఏర్పాటు చేయాలి. వీధి కుక్కల సంఖ్య పెరగకుండా చూడాలి. వీటి అమలులో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైతే చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని కూడా కోర్టు హెచ్చరించింది. వీధి కుక్కలు.. పిల్లలు, వృద్ధులపై దాడులు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోలేమని కోర్టు అభిప్రాయపడింది.

వాస్తవం



# బుమ్రాకు విశ్రాంతి

### రాహుల్‌కు వైస్ కెప్టెన్సీ
### భారత స్క్వాడ్‌లో ముగ్గురు ఐపీఎల్ హీరోలు

అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు కోసం భారత సెలెక్టర్లు స్క్వాడ్‌ను ప్రకటించారు. శుభ్‌మన్ గిల్ సారథిగా 15 మందితో కూడిన బృందాన్ని అజిత్ అగార్కర్ నేతృత్వంలోని కమిటీ ఎంపిక చేసింది. ఊహించినట్టుగానే సీనియర్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చారు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌లో విఫలమవుతున్న రిషభ్ పంత్‌ను వైస్ కెప్టెన్‌గా తప్పించి.. కేఎల్ రాహుల్‌కు బాధ్యతలు అప్పగించారు. అలానే దేశవాళీలో వికెట్ల వేటతో సెలెక్టర్లకు సవాల్ విసిరిన షమీకి మరోసారి చుక్కెదురైంది.ఐపీఎల్ 19వ సీజన్ అనంతరం భారత జట్టు జూన్ 6న అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు ఆడనుంది. ఛండీగఢ్‌లో జరుగనున్న ఈ టెస్టు కోసం స్వాడ్ ఎంపిక కోసం మంగళవారం అగార్కర్ సారథ్యంలోని సెలెక్టర్ల బృందం, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా సమావేశం నిర్వహించారు. స్వదేశంలో జరుగబోయే ఈ టెస్టులో ఓపెనర్‌గా యశస్వీ జైస్వాల్, మిడిలార్డర్ బ్యాటర్లుగా పడిక్కల్, సాయి సుదర్శన్‌లకు అవకాశం లభించింది. బుమ్రా గైర్హాజరీలో పేసర్లుగా సిరాజ్, ఐపీఎల్‌లో రాణిస్తున్న ప్రసిధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్ ఎంపికయ్యారు. స్పిన్ యూనిట్‌లో కుల్దీప్ యాదవ్, ఆల్‌రౌండర్‌గా వాషింగ్టన్ సుందర్, పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్ రెడ్డికి స్క్వాడ్‌లో చోటు దక్కింది. అఫ్గనిస్థాన్‌తో టెస్టు ఆడడం ద్వారా ప్రిన్స్, గుర్నూర్, హర్ష్ దూబేలు సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయనున్నారు.వన్డే జట్టులో.. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్‌తో పాటు హార్దిక్ పాండ్యాకు చోటు దక్కింది. అలానే.. ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, ఇషాన్ కిషన్ ఎంపికయ్యారు. కాబూలీ టీమ్‌తో జూన్ 14 నుంచి భారత జట్టు మూడు వన్డేలు ఆడనుంది. తొలి వన్డే ధర్మశాలలో, లక్నోలో జూన్ 17న రెండో వన్డే , జూన్ 20న చెన్నైలో మూడో వన్డే నిర్వహించనున్నారు.



భారత టెస్టు స్క్వాడ్ : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), సాయి సుదర్శన్, రిషబ్ పంత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), పడిక్కల్, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, ప్రిన్స్ యాదవ్.

భారత వన్డే స్క్వాడ్ : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే.

# వైభవ్ ఊచకోత

చావోరేవో పోరులో వైభవ్ సూర్యవంశీ(93) ఊచకోతకు లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు బలయ్యారు. వైభవ్ విధ్వంసంతో ప్లే ఆఫ్స్ చివరి బెర్తుపై కన్నేసిన రాజస్థాన్ రాయల్స్‌కు కీలకమైన రెండు పాయింట్లు వచ్చాయి.

జైపూర్‌లో లక్నో బౌలర్లపై తుఫాన్‌లా విరుచుకుపడిన వైభవ్.. భారీ అర్ధ శతకంతో లక్ష్యాన్ని మంచుముక్కలా కరిగించాడు. యశస్వీ(43) కెప్టెన్ ఇన్నింగ్స్‌కు, జురెల్(53 నాటౌట్) మెరుపులు తోడవ్వగా రాజస్థాన్ అదిరే విజయంతో పంజాబ్ కింగ్స్‌ను వెనక్కి నెట్టి నాలుగో స్థానానికి ఎగబాకింది.ప్లే ఆఫ్స్‌లో నిలవాలంటే గెలవ తప్పని మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ పంజా విసిరింది. హ్యాట్రిక్ ఓటముల నుంచి తేరుకుంటూ అదిరే విజయంతో నాకౌట్ ఆశల్ని సజీవంగా ఉంచుకుంది. లక్నో నిర్దేశించిన 221 పరుగుల భారీ ఛేదనలో ఆశ్చర్యంగా వైభవ్ సూర్యవంశీ(93 38 బంతుల్లో 7 ఫోర్లు, 10 సిక్సర్లు) బదులు ఓపెనర్ యశస్వీ జైస్వాల్(43) చితక్కొట్టాడు. తొలి ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు.. ఆపై మొహ్సిన్ ఓవర్లో సిక్స్, మూడు ఫోర్లతో 19 పరుగులు పిండుకున్నాడు. మొదట్లో టైమింగ్ కుదరక నెమ్మదించిన వైభవ్ పవర్ ప్లే ఆఖరి ఓవర్లో రెండు ఫోర్లు, సిక్సర్ బాదగా రాజస్థాన్ అజేయంగా 71 పరుగులు చేసింది. చెలరేగుతున్న యశస్విని ఔట్ చేసి ఈ జోడీని ఆకాశ్ విడదీశాడు.లక్నోకు తొలి వికెట్ అందించిన ఆకాశ్‌కు చుక్కలు చూపిస్తూ.. 6, 4, 4, 6, 4 తో 26 రన్స్ రాబట్టి 23 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు వైభవ్. ఆ తర్వాత మరింత ఉతికేసిన చిచ్చరపిడుగు ధ్రువ్ జురెల్(53 నాటౌట్)తో కలిసి లక్ష్యాన్ని కరిగించాడు. 92 పరుగుల వద్ద మొహ్సిన్ పొర పాటుతో రనౌట్ తప్పించుకున్నాడు. కానీ, అదే ఓవర్లో సమద్ చేతికి చిక్కాడు. అప్పటికే రాజస్థాన్ విజయానికి చేరువవ్వగా జురెల్, ఫెరీరా(16 నాటౌట్)లు లాంఛనం పూర్తి చేశారు. ఫెరీరా సిక్సర్‌తో 7 వికెట్ల తేడాతో గెలుపొందిన రాజస్థాన్ ప్లే ఆఫ్స్ పోటీలో నిలిచింది.టాస్ ఓడిన లక్నోకు ఓపెనర్లు మిచెల్ మార్ష్(96), జోష్ ఇంగ్లిస్(60)లు మెరుపు ఆరంభాన్నిచ్చారు. జైపూర్ మైదానంలో ప్రేక్షకులను అలరిస్తూ





రాజస్థాన్ బౌలర్లను బెంబేలెత్తిస్తూ ఇద్దరూ పోటీపడి బౌండరీలు బాదారు. దాంతో, పవర్ ప్లలోనే స్కోర్ 80 దాటింది. పిడుగుల్లే విరుచుకుపడిన ఇంగ్లిస్‌ను బౌల్డ్ చేసిన యశ్ రాజ్ ఎట్టకేలకు ఈ జోడీని విడదీసి రాజస్థాన్‌కు ఉపశనమనమిచ్చాడు.ఇంగ్లిస్ ఔటైనా మార్ష్ జోరు తగ్గించలేదు. రాజస్థాన్ పేలవ ఫీల్డింగ్ కూడా కలిసి రావడంతో.. పూరన్(16), కెప్టెన్ రిషభ్ పంత్(35)లతో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన మార్ష్ స్కోర్ రెండొందలు దాటించాడు. కానీ, ఆర్చర్ వేసిన ఆఖరి ఓవర్లో మార్ష్, పంత్ రనౌటవ్వగా.. అయుశ్ బదొని(0) బౌల్డయ్యాడు. టపటపా మూడు వికెట్లు పడడంతో లక్నో నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది.

# గ్రామాల్లో యువత డబ్బు పొదుపు చేయాలి




వాస్తవం : చిగురుమామిడి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సహాయక సంఘాల సభ్యులు స మిష్టిగా డబ్బు పొదుపు చేసుకోవాలని పురుషుల పొదుపు సం ఘం సమితి మండల పరిధి అధ్యక్షుడు పి ప్రభాకర్ అన్నారు. మంగళవారం నవాబుపేట గ్రామ పురుషుల పొదుపు సంఘు ం 14వ వార్షికోత్సవ మహా సభను నవాబుపేట పురుషుల పొదుపు సంఘం భవనం ఆవరణలో అధ్యక్షుడు కంది వేణు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార వికాస సంస్థ వ్యవస్థాపకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత కీ.శే. మామిడి రామారెడ్డి చిత్ర పటానికి నివాళి అర్పించి,గత ఏడాది క్రితం మరణించిన సంఘం సభ్యులకు మౌనం పాటించిన అనంత రం పురుషుల పొదుపు సంఘంలో సభ్యులుగా చేరిన ప్రజల ఆర్థిక అవసరాలు మెరుగు పరిచే నియమిత పొదుపులు బోన స్, ఇన్సూరెన్స్,అప్పులు,అభయ నిధి పాలసీ వంటి తదితర అంశాలపై వివరించారు. నవాబుపేట పురుషుల పొదుపు సం ఘం 2011 సంవత్సరంలో 50 మంది సభ్యులతో ప్రారంభమై 2026 సంవత్సరానికి 451 మంది సభ్యులతో 90,24,54 2 రూపాయల నిధులను కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు అప్పులు,అభయనిధి ఇన్సూరెన్స్ లకు సంబంధించిన సందేహాలను సమితి పెద్దలను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప సర్పంచ్ ఇను గాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని యువత డబ్బు పొదుపు చేసుకొని ఆర్థిక స్వాలంబన కలిగి ఉండాలన్నారు. గ్రా మ యువత పొదుపు సంఘంలో సభ్యులుగా చేరి క్రమ పద్ధ తిలో ఆర్థిక వెసులుబాటు కల్పించుకావాలన్నారు. అనంతరం సమితి ఎన్నికల అధికారి సకినాల రమేష్ పర్యవేక్షణలో అధ్య క్ష,ఉపాధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో అధ్యక్షునిగా కాంతాల అజెందర్ రెడ్డిని,ఉపాధ్యక్షునిగా ఠాకూర్ జితేందర్ సింగును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పాలక వర్గ సభ్యులు కూతు రు సంపత్ రెడ్డి,దుర్గం వెంకటేశం,బత్తిని సత్తయ్య,టి ధర్మేం దర్ సింగ్,ఎం బాలయ్య,ఎస్ రామ్ రెడ్డి,ఇ అయిలారెడ్డి,బ త్తుల రాజేశం,వి మల్లేశం మాజీ పాలక వర్గం సభ్యులు బో యిని సతీష్,మాడ శ్రీనివాస్,నవాబుపేట పురుషుల పొదుపు సంఘం సభ్యులు అనుమాండ్ల సత్యనారాయణ, బోయిని రా జయ్య, కాశపాక సంపత్,ఆసర సంజీవ్,వరకోలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ మండలంలోని 4 గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మంగళవారం జైపూర్ మండలంలోని టేకుమ ట్ల, షెట్పల్లి, కుందారం, గంగిపల్లి గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయ తీలలో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వ హించాలని, ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు గోనె సంచులు అమర్చి తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, కంపోస్టు షెడ్ల నందు వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చే యాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన అనంతరం, వాటిని సకాలంలో పూర్తి చేసి జూ న్ 2వ తేదీ లోపు గృహప్రవేశాలు పూర్తి చేయాలని ఆదేశిం చారు. అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రై తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సెంట ర్ నిర్వాహకులకు సూచించారు. గ్రామంలో ఉన్న మినరల్ వా టర్ ప్లాంట్‌ను తనిఖీ చేసి నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్లాంట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. కుందారంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, మరింత మంది కూలీలు పనులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధి పనుల వద్ద తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం గ్రామస్తుల తో నేరుగా మాట్లాడి ఉచిత కరెంటు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, గ్రామ ప ంచాయతీ పారిశుధ్య పనులపై ఆరా తీశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ చంద్రయ్య, ,ధర్మా రాణి, జి. సత్యనారా యణ, , బాపురావు, సంతోష్, బి. బాలయ్య, సర్పంచ్ బల్ల వెంకటేష్, ఉప సర్పంచ్ గోనె ప్రవీణ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు ఆర్. శ్రావణి, విష్ణువర్ధన్, సత్యనారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు విద్యుత్ ఏర్పాట్లు



వాస్తవం : భూపాలపల్లి

కాళేశ్వరంలో ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు నిర్వహిం చనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా విద్యుత్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. లక్షలాది మంది భక్తులకు ఎ టువంటి అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సర ఫరా అందించడమే లక్ష్యమని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ క ర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ తెలిపారు. పుష్కరాల కోసం 330 ఎనిమిది మీటర్ల స్తంభాలు, 152 తొమ్మిది మీటర్ల స్తంభాలు, 8 పదకొండు మీటర్ల స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు 5 కి.మీ 11 కేవీ లైన్, 12 కి.మీ ఎల్‌టీ లైన్ నిర్మాణం పూర్తి చేసినట్లు వెల్లడించారు. మొత్తం 18 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యుత్ సరఫరా పర్యవేక్షణ కోసం 16 కీలక ప్రాంతాల్లో 12 రోజుల పాటు ప్రత్యేక బృందాలు విధు లు నిర్వహించనున్నాయి. మొత్తం 150 మంది సిబ్బంది రౌం డ్ ది క్లాక్ విధుల్లో ఉంటారని తెలిపారు. దేవాలయం, టెంట్ సిటీ, వీఐపీ ఘాట్, మెయిన్ ఘాట్, హరిత హోటల్ ప్రాంతా లకు డబుల్ ఫీడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ఒక ఫీడర్‌లో అంతరాయం వచ్చినా మరో ఫీడర్ ద్వారా వెంటనే విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కాళేశ్వరం, మహాదేవపూర్, 132 కేవీ కాటారం సబ్‌స్టేషన్ వద్ద ప్రత్యేక బ్రేక్‌డౌన్ బృందాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. విద్యుత్ భద్రతా సూచనలు పాటించాలని, అత్యవసర పరిస్థితుల్లో టో ల్ ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించాలని భక్తులకు సూచిం చారు.

# కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం



వాస్తవం : వేములవాడ

కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణాన్ని బలోపేతం చేయడ మే లక్ష్యంగా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్, రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలు, గ్రామ కమిటీలు వేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం చందు ర్తి మండల అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన గొట్టె ప్రభా కర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చింతపంటి రామా స్వామిలను విప్ ఆది శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భ ంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఎన్నికలు ఏవైనా కాం గ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాల న్నారు. దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ మరోసారి ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్ పి టి సి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌లో సన్న వరి పండించండి



## కలెక్టర్ హైమావతి

వాస్తవం : చేర్యాల

వచ్చే ఖరీఫ్ సీజన్‌లో ప్రతి రైతు సన్న వరి ధాన్యం పండిం చేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. మంగళవారం చేర్యాల పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మక్కలు,వరి ధాన్యం లిఫ్టింగ్‌లో జాప్యం జరుగుతుండటాన్ని గమనించిన కలెక్టర్, ఏఎంసీలోని షెడ్ ఉన్న ప్రాంతంలో కొనుగోలు చేసిన ధా న్యాన్ని దిగుమతి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. షెడ్ లోపల ఉన్న వరి, మక్కలను వెంటనే కాంటా చేసి కొను గోలు చేసి శుభ్రం చేయాలని సూచించారు. ఏఎంసీ, చుట్టు పక్కల ప్రాంతాల నుండి లారీలు, ట్రాక్టర్లలో వచ్చే ధాన్యాన్ని ఇక్కడ దిగుమతి చేసి సివిల్ సప్లై అధికారుల సమక్షంలో భద్రపరచాలన్నారు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడవద్దని క లెక్టర్ భరోసా ఇచ్చారు. గత మూడు సీజన్లుగా దొడ్డు రకం వడ్లు పండించడం వల్ల గోదాములు,మిల్లుల్లో స్టోరేజికి ఇ బ్బంది అవుతోందని తెలిపారు. రైతులు సన్న వడ్లు పండిస్తే ఆ ధాన్యాన్ని రేషన్ దుకాణాలకు పంపిస్తామని చెప్పారు. అం దుకే వచ్చే ఖరీఫ్‌లో తప్పనిసరిగా సన్న వడ్లను సాగు చే యాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# ఐ కె పి కొనుగోలు కేంద్రాల్లో పేరుకు పోయిన ధాన్యం రాశులు

## ఐకేపీ కేంద్రాల్లో రైతన్నల అరిగోసలు లారీలు రావట్లేవంటూ కాంటాలు ఆలస్యం చేస్తున్న నిర్వాహకులు



వాస్తవం : ఇల్లంతకుంట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతుల పాలిట శాపంగా మారినాయాన్నది వాస్తవం. అధికారుల, కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం, రవాణా సదుపాయాల లేమితో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఐకేపీ కేంద్రాల్లో నిలువనీడ, త్రాగునీరు లేక, కాంటాలు కాక, రోజుల తరబడి ధాన్యాన్ని కాపలా కాస్తూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న. కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు గాస్తున్న దుస్థితి నెలకొంది. సకాలంలో ధాన్యం తరలింపు జరగకపోవడంతో కొనుగోలు ప్రక్రియ పూర్తిగా నత్తనడకన సాగుతోంది. లారీల కొరత కారణంగా ధాన్యం ఎగుమతులు పూర్తిగా నిలిచిపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం రాశులు అనేకం పేరుకుపోయాయి. మరోవైపు కాంట వేసిన ధాన్యం బస్తాలు తరలించిన లారీలను దిగుమతి చేయడం ఆలస్యమవుతున్న పరిస్థితి.ఇది లా ఉండగా.మిల్లర్లు ఐకేపీ కేంద్రాల నిర్వాహకులతో కుమ్మక్కై కాంటాలు పూర్తయి ధాన్యం బస్థాలును దిగుమతి సమయంలో తరుగు పేరిట కింటాకు రెండు నుండి మూడు కేజీలు కోత విధిస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పెట్టుబడుల వలన నష్టాల్లో ఉన్న తమను ఈ తరుగు మరింత నష్టాల్లోకి నెడుతోందని, రైతుల కష్టానికి విలువ లేకుండా పోతుందా అంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం తేమ శాతం, తాలు పేరుతో కాంటాలు ఆలస్యం చేస్తే వడ్లను ఆరబోసి,అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు టార్పాలిన్ ఇవ్వట్లేరని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని వెంటనే లారీలను సమకూర్చి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని, మిల్లర్ల అక్రమ తరుగు దందాపై చర్యలు తీసుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# యువత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



## 41 వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఘన నివాళి

వాస్తవం : ఇల్లంతకుంట

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వర్ధంతి సందర్భంగా ఇల్లంత కుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామంలో. ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యం లో ఆయనకు ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వెట్టి చాకిరి,అన్యాయం అంటరాని తనానికి వ్యతి రేకంగా పోరాడిన సుందరయ్య ఆ భావ జాలం తొని కమ్యూనిస్టు పార్టీలో చేరి దక్షిణ భారత దేశంలోని కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి న మొదటి వ్యక్తి అని కొనియాడారు.తనకున్న ఆస్తులను భూమి లేని నిరుపేద దళితులకు పంచిన గొప్ప త్యాగమూర్తి సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన స్ఫూర్తి తో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిల్పు నిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు రాజి రెడ్డి తిరుపతి భారతి మల్లా రెడ్డి మల్లయ్య లక్ష్మి రాజు శ్రీనివాస్ లక్ష్మి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి నది అంత్య పుష్కరాల సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లపై మంచిర్యాల డీసీపీ క్షేత్రస్థాయి సందర్శన



వాస్తవం : జైపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి నది అంత్య పుష్కరాల నేపథ్యంలో భక్తుల రాకపోకలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ రోజు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మరియు ఇతర పోలీస్ అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వంతెనలను సందర్శించి పరిశీలించారు.ఈ పుష్కరాలు మే 21వ తేదీ ఉదయం నుండి 12 రోజుల పాటు కాళేశ్వరం సరస్వతి నది తీరంలో జరగనున్నాయి.ఈ సందర్భంగా రామగుండం, పెద్దపల్లి,ఆదిలాబాద్, నిర్మల్,ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి జైపూర్, భీమారం, చెన్నూర్ మార్గాల మీదుగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.భక్తుల రాకపోకలు సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,భద్రతా చర్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై అధికారులతో చర్చించారు. పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు డీసీపీ ఆదేశాలు జారీ చేశారు.డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, కోటపల్లి ఎస్సై రాజశేఖర్,భీమారం ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.

# గోశాలలో శ్రమదానం



## ఎండు గడ్డి నిల్వలో ఆలయ సిబ్బంది సేవాభావం

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపురంలోని గోశాలలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రైతులు విరాళంగా అందించిన సుమారు 70 టన్నుల ఎండు గడ్డిని మంఞ గోశాలలో భద్రపరిచే కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున శ్రమదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ఆధ్వర్యంలో ఈఈ, ఏఈ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, కిందిస్థాయి ఉద్యోగులు గడ్డి కట్టలను గోశాలలో సక్రమంగా వేరు చేసి నిల్వ చేశారు.మండుతున్న ఎండలను సైతం లెక్కచేయకుండా సేవాభావంతో పనిచేసిన సిబ్బందిని ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ప్రత్యేకంగా అభినందించారు.

# జైపూర్ మండల్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా వేముల రవి గౌడ్



వాస్తవం : జైపూర్

మండల కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. యువ నాయకుడు, ఉత్సాహవంతుడు వేముల రవి గౌడ్ గారు మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నియమితులయ్యారు.జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆకారం రమేష్ మరియు మండల ప్రెసిడెంట్ చల్ల విశ్వంభర్ రెడ్డి గారి చేతుల మీదుగా వేముల రవి గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై నూతన జనరల్ సెక్రెటరీకి ఘనంగా స్వాగతం పలికారు.నియామకం అనంతరం వేముల రవి గౌడ్ గారు భావోద్వేగంగా మాట్లాడుతూ – “నాపై అపారమైన నమ్మకం ఉంచి ఈ గురుతర బాధ్యతలు అప్పగించిన గౌరవ మంత్రి వర్యులు శ్రీ వివేక్ వెంకటస్వామి గారికి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు శ్రీ వంశీ కృష్ణ గారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పిన్నింటి రఘునాథ్ రెడ్డి గారికి నేను జీవితాంతం రుణపడి ఉంటాను. వారి ఆశయాలకు అనుగుణంగా జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తా. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చేందుకు నా వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తా” అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల ఇంచార్జ్ ఆకారం రమేష్, మండల ప్రెసిడెంట్ చల్ల విశ్వంభర్ రెడ్డి, గుడెల్లి శ్రీనివాస్ రెడ్డి, అంబల్ల రవీందర్ రెడ్డి, గోనే నర్సయ్య, కాసిపేట సతీష్, గుడుగుల సాగర్,మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్, ఉస్మామల్ల రవి, సుంకరి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ఇరిగిరాల శ్రావణ్ తదితర మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానం చేశారు.




# ఐకెపి కేంద్రాలను సందర్శించిన డీసీపి ఏసిపిలు

## మధ్యవర్తుల జోక్యాన్ని అరికట్టాలన్న డీసీపీ

వాస్తవం : మాడుగుల

మహేశ్వరం జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కే.నారాయణ రెడ్డి,ఐపీఎస్ ఇబ్రహీంపట్నం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కేపీవీ రాజు తో కలిసి మాడుగుల మండల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రమును సందర్శించి రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా సంబంధిత సంఘాల అధికారులతో మాట్లాడిన డీసీపీ రైతులకు తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, నీడ, పారిశుధ్య సదుపాయాలు, పరిశుభ్రత, టోకెన్ పంపిణీ, ధాన్యం తూకం సక్రమంగా నిర్వహించడం రైతులు ఇబ్బందులు పడకుండా క్యూలైన్లను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, రైతుల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద శాంతి భద్రతలు కాపాడాలని, మధ్యవర్తుల అక్రమ జోక్యాన్ని అరికట్టాలని,ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.కొనుగోలు కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించి కేంద్రాలు సజావుగా పనిచేసేలా చూడాలని తెలిపారు.అనంతరం డీసీపీ మాడ్గుల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్ రికార్డులు,రిజిస్టర్లు, పెండింగ్ పిటిషన్లు, స్టేషన్ ఆస్తులు, బీట్ బుక్స్, క్రైమ్ రికార్డులు, రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు స్టేషన్ పరిసరాల నిర్వహణను పరిశీలించారు. సీసీటీవీ కెమెరాల పనితీరు, వైర్లెస్ కమ్యూనికేషన్ పరికరాలు, స్టేషన్ పరిశుభ్రత సిబ్బంది క్రమశిక్షణను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డీసీపీ అధికారులు సిబ్బంది ప్రజలకు స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ విధులను అంకితభావంతో, నిజాయితీతో.ఉత్సాహంగా నిర్వహించాలని సూచించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు అనుమానాస్పద వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి పహారా,వాహన తనిఖీలు, బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజల ఫిర్యాదులకు తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం పెంచుకొని కమ్యూనిటీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. చివరగా డీసీపీ మాడ్గుల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరును అభినందిస్తూ ప్రజా సేవలో నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల సిఐ వేణుగోపాలరావు ఎస్సైలు రాఘవేందర్ నాగరాజు స్టేషన్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



# కార్మికులకు అండగా పాలకవర్గ సభ్యులు



## ఎంపీఓ శ్రీనివాసరెడ్డి

వాస్తవం : మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికులకు అండగా పాలకవర్గ సభ్యులు ఉండడం చాలా సంతోషకరమైన విషయమని ఎంపిఓ శ్రీనివాసరెడ్డి అన్నారు.మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించి వారికి మంగళవారం ఎంపీ ఓ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ రాజనర్సింహ పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో నిరంతరం గ్రామ అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు అండగా ఉంటామని పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..

# ఐటీసీ పరిశ్రమ సహకారంతో దివ్యాంగులకు ఉపాధి

వాస్తవం : మనోహరాబాద్

ఐటీసీ పరిశ్రమ సహకారంతో దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తామని ఆ పరిశ్రమ ప్రతినిధి సారా అన్నారు.మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం సర్పంచ్ రాజనర్సింహ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉద్యోగ భద్రతపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..



# నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

## విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 కార్యచరణ భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు.ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతో పాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు.ఐటీఐ, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు.పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆద్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు.జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు.నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆద్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఈకార్యక్రమంలో డీఆర్ డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం డీజీఎం జిష్ణుదత్తకు ఆత్మీయ వీడ్కోలు



వాస్తవం : జైపూర్

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ రెగ్యులేటరీ మరి యు కమర్షియల్ విభాగంలో డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా వి ధులు నిర్వహిస్తున్న జిష్ణుదత్త కంపెనీ నుండి బది లీపై వెళు _న్న సందర్భంగా సోమవారం ప్లాంట్ ఆవరణలో ఆ త్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈడీ (ఫ్రూరా) శ్రీ సిహెచ్. చిరంజీవి గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఈడీ చిరంజీవి మాట్లాడుతూ, "జిష్ణుదత్త 2016లో పవర్ ప్లాంట్‌లో విధుల్లో చేరి రెగ్యులేటరీ మరియు కమర్షియల్ విభాగంలో దాదాపు 10 సంవత్సరాలు కంపెనీకి విశేష సేవలందించారు. పవర్ ప్లాంట్‌లో రెగ్యులేటరీ మరియు కమర్షియల్ విభా గం అత్యంత కీలకమైనది. ప్లాంట్ సాంకేతిక కార్యకలాపాల కు, బాహ్య ప్రపంచానికి ఇది వారధిలా పనిచేస్తుంది. కేంద్ర, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిషన్లతో సత్సంబంధాలు కొనసా గించడం, ప్లాంట్ చట్టబద్ధంగా నడిచేందుకు అవసరమైన అ నుమతులు, లైసెన్సులు పొందడం, ఉత్పత్తి అయ్యే విద్యుత్‌కు ఖచ్చితమైన ధర నిర్ధారించడం, నిర్వహణ ఖర్చులతో కూడిన టారిఫ్ పిటిషన్లను సిద్ధం చేసి జు=జకి దాఖలు చేయడం వం టి కీలక బాధ్యతలు ఈ విభాగం నిర్వహిస్తుంది" అని వివరిం చారు. "జిష్ణుదత్త గారి హయాంలో ఆర్బిట్రేషన్‌లో ఉన్న టారి ఫ్ పిటిషన్లను సకాలంలో, సంపూర్ణ సమాచారంతో సమర్పిం చడం ద్వారా కంపెనీకి సుమారు రూ. 1200 కోట్ల వరకు జ రిమానాలు లేకుండా లాభం చేకూరింది" అని ఆయన కొని యాడారు. అనంతరం పలువురు అధికారులు మాట్లాడుతూ జిష్ణుదత్తతో తమకున్న అనుబంధాన్ని, పని అనుభవాల ను పంచుకున్నారు. వ్యక్తిగత కారణాలతో ప్లాంట్‌ను వీడుతు న్న జిష్ణుదత్తకి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ జీఎం ఎం. నరసింహారావు, జీఎం ఎం. మదన్‌మోహన్, ఏజీఎం (పీసీఎస్) కే. సూర్యనారా యణ రాజు, డీజీఎంలు వేణుగోపాల్, వీరబ్రహ్మం, జనగామ శ్రీనివాస్, మహేందర్, రాజేష్, డీజీఎం (ప ర్సనల్) కిరణ్ బాబు, ఎస్ఓ టు ఈడీ వెంకటయ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

## ఎస్ఐ సుభాష్ గౌడ్



వాస్తవం : మనోహరాబాద్

ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ ప్రయాణికులను హెచ్చ రించారు. మనోహరాబాద్ మండలంలోని కూచారం యూ ట ర్న్ నుంచి ముప్పిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఏరియా వైపు రాంగ్ రూట్ లో వస్తున్న వాహనాల సమస్యపై మంగళవారం హైవే అధికారులు, పరిశ్రమల యాజమాన్యంతో కలిసి ఎస్ఐ సుభా ష్ గౌడ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశ్రమలకు వచ్చే వా హనాలు రాంగ్ రూట్లో రావడం వల్ల ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, నాయకులు పాల్గొని ప్ర యాణికులకు ఇబ్బందులు జరగకుండా, చర్యలు తీసుకోవాలని కోరారు..

# కొనసాగుతున్న జన గణన





వాస్తవం : చందుర్తి

భారతదేశ జనాభా గణన-2027 భారతదేశ వ్యాప్తంగా ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన జనాభా గణన కార్యక్రమం రెండు దశలో జరుగనుంది. మొదటి దశ ఇండ్ల జాబితా, ఇండ్ల గణన మే 11 నుండి 9జూన్ 2026 వరకు కొనసాగుతుంది. ఆల్ రెడీ ఎన్యుమారేటర్ లకుకేటాయించినబ్లాక్ లలో క్షేత్రస్థాయి లో జనాభా గనణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రెండవ దశలో జనాభా గణన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. ఇది ఫిబ్ర వరి 2027లో జరుగుతుంది. చందుర్తి మండలం బండపల్లి, ఎన్గల్ ఒక సర్కిల్ గా తీసుకొని ఆరు బ్లాకులుగా విభజిం చడం జరిగింది. ఈ ఆరు బ్లాకులకు ఒక సూపర్ వైజర్ ను కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ఎన్యుమరేటర్ లు ప్రతి గృహాన్ని సందర్శించి 34 ప్రశ్నల ద్వారా సమాచారాన్ని సేకరి స్తారు. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జరిగే జనాభా గణ న 2021లో కోవిడ్-19 మహమ్మారి కారణంగా సాధారణ షెడ్యూల్ ప్రకారం నిర్వహించుకోలేకపోయారు. ఈ సందర్భ ంగా జన గనణ సూపర్ వైజర్ ప్యారం లక్ష్మీనారాయణ మా ట్లాడుతూ ...గ్రామంలోని ప్రతి కుటుంబ సభ్యులు జనాభా గణన విధులలో పాల్గొంటున్నటువంటి సహకరించి 34 ప్రశ్న లకు సమాధానాలు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం మీరు ఇచ్చేటువంటి సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతు ంది. భారత దేశ ప్రజల ప్రయోజనం కోసం వివిధ సంక్షేమ పథకాల ప్రణాళిక రూపకల్పన కోసం ఈ సమాచారాన్ని ఉపయోగిస్తారు. అంతేకాకుండా పార్లమెంట్ సరిహద్దులు ఎంపీల సంఖ్య అసెంబ్లీ నియోజకవర్గాలలో వాటి యొక్క సరిహద్దులు ఎమ్మెల్యేల సంఖ్యను అదేవిధంగా స్థానిక సం స్థలలో పంచాయతీలకు సంబంధించిన సరిహద్దులు జెడ్పిటి సి, ఎంపిటిసి, సర్పంచులు, వార్డు మెంబర్ల సంఖ్యలను నిర్ణ యించడానికి ఈ సమాచారాన్ని ఉపయోగిస్తారు. క్షేత్రస్థాయిలో కుటుంబ సభ్యులకు కొన్ని అపోహలు ఉన్నాయి ఏమిటంటే మేము ఇచ్చే సమాచారము వల్ల మా, మాకు సంబంధించిన సంక్షేమ పథకాలు ఎక్కడ తొలగిస్తారని భయం, వైట్ రేషన్ కార్డ్ ఉన్నవాళ్లు ఎక్కడ వైట్ కార్డు తొలగిస్తారనే భయం ఉ న్నాయి కానీ మీరు ఇలాంటి అపోహలకు భయపడకండి మీ సంక్షేమ పథకాలు గాని రేషన్ కార్డులు గాని ఈ సమాచారం ద్వారా తొలగించడానికి ఎలాంటి సంబంధం లేదు కాబట్టి ని ర్భయంగా సమాచారాన్ని ఇవ్వవలసిందిగా కోరారు.

# కలెక్టర్ సుడిగాలి పర్యటన

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల ఆకస్మిక తనిఖీ



వాస్తవం : తిరుమలగిరి


జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రానున్న వారం రోజుల్లో నిర్దేశిత కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్ప ష్టం చేశారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కే ంద్రాన్ని సందర్శించారు. నాగారం మండలం ఈటూరు గ్రా మంలోని 'సోమేశ్వర రైస్ మిల్లు'ను సందర్శించి అన్‌లోడి ంగ్ సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారుల సమ న్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా అన్‌లోడిం గ్ చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎ లాంటి ఆలస్యం జరగకుండా ఉండేందుకు వీలుగా, పెద్ద ఎ త్తున అన్‌లోడింగ్ పాయింట్లను గుర్తించినట్లు ఆయన వెల్ల డించారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొ నుగోలు చేస్తుందని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రా నున్న వారం రోజులు అత్యంత కీలకం కాబట్టి అధికారులు, మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేసి లారీలను వేగంగా అన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు.

# జిల్లాలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని కిరాణా దుకాణాలు, పాన్ షా పులు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, గంజాయి అక్ర మ రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు పోలీసు లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ తనిఖీలలో నార్కోటిక్ జాగిలాలను వినియోగించి అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగు లను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులు ప్రజల కు మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదా ర్థాల నిర్మూలన కోసం పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్య లు చేపడుతున్నారని తెలిపారు. మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగంపై ఎలాంటి సమాచారం తెలిసినా వెం టనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ప్రజ ల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన కార్యక్రమాలు మరియు భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసా గుతాయని అధికారులు పేర్కొన్నారు.

# ప్రపంచంలోని ప్రజలందరి కోసం ప్రార్థనలు చేయాలి

## రెవరెండ్ డాక్టర్ కేవీ పాల్

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 800 కోట్ల ప్రజల కోసం ప్రార్థనలు చేయాల్సిన అవసరం ఉందని నేషనల్ ప్రేయర్ మూవ్ మెంట్ వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ కేవీ పాల్ అన్నారు. ఉప్పర్ పల్లి , చింతల్మెట్ మార్గంలోని రాక్ చర్చిలో మంగళవారం ఫెలోషిప్ కోశాధికారి పాస్టర్ బట్టు శ్రీకాంత్ అధ్యక్షతన పాస్టర్ క్రిష్టపర్ రాజ్ సహకారంతో రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రెవరెండ్ డాక్టర్ కేవీ పాల్ మాట్లాడుతూ...ఈ నెల 24న ప్రపంచ పెంతుకోస్తు దినాన్ని నిర్వహించడం జరుగుందని తెలిపారు. ఆ రోజు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో, జిల్లాలలో గ్లోబల్ డే ఆఫ్ ప్రేయర్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ ప్రార్థనలను విజయవంతం చేయడానికి ప్రతి క్రైస్తవుడు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్లోబల్ డే ఆఫ్ ప్రేయర్ సందర్భంగా దేశం లోని 145 కోట్లు, హైదరాబాద్ నగరంలో ఉన్న 1 . 35 కోట్ల ప్రజల కోసం ప్రార్థించడం జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్ మండలానికి సంబందించి ఈ నెల 24 సాయంత్రం 6 గంటలకు ఉప్పర్ పల్లి లోని రాక్ చర్చిలో ప్రార్థనలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతి సంఘం నుంచి 10 మంది వరకు వచ్చి ప్రార్థనలు చేయాలన్నారు.రెవరెండ్ డాక్టర్ కేవీ పాల్ చెప్పిన బైబిల్ సందేశాలను పాస్టర్ డానియేల్ ప్రవీణ్ తెలుగు లో తర్జుమా చేశారు. ప్రత్యేక అథిధులుగా గుంటురు ప్రత్తిపాడు నుంచి వచ్చిన పాస్టర్ నెలటూరి లూథర్ బాబు రాజేంద్రనగర్ పాస్టర్స్



ఫెలోషిప్ తో తనకున్న అనుబంధాన్ని వివరించారు. పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి ఆతీథ్యం ఇచ్చిన పాస్టర్ క్రిష్టఫర్ రాజ్ తన కవితలతో సభికులను ఆకట్టుకున్నారు. చిన్నారి శ్రేష్ట ఆరాధ్య పాడిన క్రైస్తవ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ కె. సుందర్ పాల్, అధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ప్రణీత్ బాబు, ఉపాధ్యక్షులు పాస్టర్ ప్రమోద్ కుమార్, సంయుక్త కార్యదర్శి పాస్టర్ సోమారం రాజ్ కుమార్, కమిటీ సభ్యులు రెవరెండ్ ఎం. విజయ్ కుమార్, పాస్టర్ గుంటి డానియేల్, పాస్టర్ యేసు రత్నం, బ్రదర్ రాజ్ కుమార్ ఇశ్రాయేలు, రాజేంద్రనగర్ మండల పాస్టరమ్మల ఫెలోషిప్ ఉపాధ్యక్షులురాలు సిస్టర్ ఎస్. యేసుమణి, ప్రధాన కార్యదర్శి సిస్టర్ స్వర్ణరాజరాం లతో పాటు సీనియర్ పాస్టర్లు రెవరెండ్ థామస్ కురియన్, రెవరెండ్ ఎన్ రాజరాం, పాస్టర్ జేపీ పాల్, రెవరెండ్ వి. సువర్ణరాజు, పాస్టర్ పాల్మకుల మధు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బోరు పాయింట్ ప్రారంభోత్సవం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

మంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట మండలం కిష్టు నాయక్ తండా గ్రామ సర్పంచ్ శ్రీమతి నిర్మల సురేష్ నాయక్ గ్రామంలో నీటి ఎద్దడి ఉందని గౌరవ కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకవెళ్లగా వెంటనే ఎంపీ నిధుల నుండి బోరు మరియు మోటారు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కొబ్బరికాయ కొట్టి బోర్ పాయింట్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గ్రామ పాలకవర్గం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి దాసరి గణేష్ కృష్ణ హరి యాదగిరి బాలకృష్ణ కార్యకర్తల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మల్యాలలో టీబీ ఎక్స్ రే క్యాంపు



## టీబీ నిర్ధారణకు ఎక్స్ రే పరీక్షలు

వాస్తవం : చందుర్తి

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మల్యాల గ్రామంలో టిబీ ఎక్స్ రే క్యాంపు నిర్వహించారు.టీబీ ముక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ నిర్ధారణకు 68 మందికి ఎక్స్ రే తో పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి మందులు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ మందాల శారద, ఉప సర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు, పిహెచ్ సి హెచ్ఇ ఒ ఆంజనేయులు, టీబీ హెల్త్ సూపర్ వైజర్ లు గంగాధర్, జేత్య, టీబీ ఎక్స్ రే టెక్నీషియన్ బాలు, ఏఎన్ఎం లు పద్మ, దీన, ఆశా వర్క ర్లు, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సరస్వతి నది అంత్య పుష్కరాల సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లపై మంచిర్యాల డీసీపీ క్షేత్రస్థాయి సందర్శన

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి నది అంత్య పుష్కరాల నేపథ్యంలో భక్తుల రాకపోకలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ రోజు మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మరియు ఇతర పోలీస్ అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలు, ప్రధాన రహదారులు, వంతెనలను సందర్శించి పరిశీలించారు.ఈ పుష్కరాలు మే 21వ తేదీ ఉదయం నుండి 12 రోజుల పాటు కాళేశ్వరం సరస్వతి నది తీరంలో జరగనున్నాయి.ఈ సందర్భంగా రామగుండం, పెద్దపల్లి,ఆదిలాబాద్, నిర్మల్,ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి జైపూర్, భీమారం,చెన్నూర్ మార్గాల మీదుగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.భక్తుల రాకపోకలు



సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,భద్రతా చర్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాల పై అధికారులతో చర్చించారు. పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు డీసీపీ ఆదేశాలు జారీ చేశారు.డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, కోటపల్లి ఎస్సై రాజశేఖర్,భీమారం ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.

# వేమనపల్లిలో అక్రమ గుడుంబాపై ఉమ్మడి దాడులు, 2500 లీటర్ల పానకం ధ్వంసం



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పరిధిలోని వేమనపల్లి మండలంలో అక్రమ గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టేందుకు నీల్వాయి ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 40 మందితో కూడిన బృందం పాల్గొని, 30 గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు చేసింది. 25 డ్రమ్ములలో నిల్వ ఉన్న సుమారు 2500 లీటర్ల గుడుంబా పానకాన్ని ధ్వంసం చేశారు. గ్రామ ప్రజలకు గుడుంబా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు

## గంజాయి, మత్తు పదార్థాలు అమ్మినా, విక్రయించినా కఠిన చర్యలు అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్

వాస్తవం : హుస్నాబాద్

గంజాయి, మత్తు పదార్థాలు అమ్మినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోబడతాయని అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్ హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గంజాయి మరియు మత్తు పదార్థాల నివారించడంలో భాగంగా అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరవెల్లి, గోవర్ధనగిరి గ్రామంలో ఉన్న కిరాణా షాపులు, టీ కొట్టులు, అనుమానాస్పద ప్రాంతాలలో నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ మాట్లాడుతూ.... అక్కన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరవెల్లి, గోవర్ధనగిరి గ్రామంలో డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల పై నార్కోటిక్ డాగ్స్



తో తనిఖీలు నిర్వహించామన్నారు. గంజాయి మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేదా అక్రమంగా రవాణా చేసినా, పాన్ షాపుల్లో ఇతర షాపుల్లో అమ్మితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాలు క్రయవిక్రయాలు జరిపితే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయండి



**ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్‌లు వాహనాలను సరిపడా సమకూర్చాలి**

**ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయాలి**

**సదుపాయాల సమకూర్చాలి**

**టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతిని)

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలింపు, రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం తరలింపు, అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ, రైతులు, హమాలీలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలను ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ లు సమాకూర్చాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం లోడింగ్ కోసం, మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులు, హమాలీలు అలాగే అన్ లోడింగ్ చేసే మిల్లులు, గోదాముల్లో హమాలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని సూచించారు. ఇంకా జిల్లాలో ఉన్న గోదాములను ధాన్యం అన్ లోడింగ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ జాప్యం చేయవద్దని డీఆర్డీఓ, డీసీఓ, ఏవో మెప్మా, ఇతర అధికారులను ఆదేశించారు. ఆయా మండలాలకు చెందిన సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్ లు తప్పనిసరిగా తనిఖీలు చేస్తూ సూచనలు చేయాలని సూచించారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్**

వాస్తవం : మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ అన్నారు. మండల కేంద్రమైన మనోహరాబాద్ రైతువేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంటల సాగు మెలకువలను ఏ విధంగా ఉపయోగించాలో వీడియో స్క్రీన్ ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్రవంతి,ఏఈవోలు సచిన్,నరేందర్ గౌడ్,స్థానిక రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ అసత్య ఆరోపణ



**ఏఎంసి వైస్ చైర్మన్ బంక చందు**

వాస్తవం : హుస్నాబాద్

ధాన్యం కొనుగోలు పూర్తి పారదర్శకంగా జరుగుతోందని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే బీఆర్ఎస్ అసత్య ఆరోపణ చేస్తుందని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేస్తున్న ఆరోపణలను కొట్టి పారేశారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు లో పాలకవర్గ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం లో మాట్లాడారు. రైతులను దళారీ వ్యవస్థ నుంచి కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇప్పటివరకు 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం, 40 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని చెప్పారు. ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## నేటి యువతరం సుందరయ్య మార్గాన్ని అనుసరించాలి

**ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి**

**సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు**

వాస్తవం : కోనరావుపేట

సిపిఎం కోనరావు పేట మండల కమిటీ ఆధ్వర్యంలో మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సభను మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జవ్వాజీ విమల అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.... దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం నిరంకుశ పాలన, వెట్టి చాకిరి, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సుందరయ్య సమర్థ నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ప్రజల కోసం నిరంతరం పోరాడిన సుందరయ్య జీవితం నేటి రాజకీయ నాయకులకు ఆదర్శమని, ఆయన అనుసరించిన నిబద్ధత, త్యాగం, నిజాయితీ, ప్రజాసేవా మార్గాన్ని ప్రతి ప్రజాప్రతినిధి అనుసరించాలని కోరారు. భూమి కోసం, భుక్తి కోసం, బానిసత్వ విముక్తి కోసం సుందరయ్య నడిపిన వర్గపోరాటాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతూ ప్రభుత్వ వ్యవస్థల్లో కూడా మతాన్ని చొప్పించే ప్రమాదకర విధానాలు అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలతో సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్న పాలకులకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. సుందరయ్య పోరాట పంథానే కమ్యూనిస్టు ఉద్యమాలకు దిక్సూచి అని పేర్కొంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో గ్రామాల స్థాయిలో విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్,సిపిఎం నాయకులు రేణుక,షబ్బీర్,తిరుపతి,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు 13 చెక్‌లను పంపిణీ చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

వాస్తవం : జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఎర్రగడ్డ డివిజన్(బాలానగర్ మండలం) కు చెందిన కల్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాల అర్హులైన లబ్ధిదారులకు మొత్తం 13 చెక్కులను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ అధికారుల సమక్షంలో మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులైన ఆర్ .ఐ.నాగమణి , ఆర్ .ఎ. అజయ్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇసుక తవ్వకాలు ఆపాలని కలెక్టరుకు ఫిర్యాదు

వాస్తవం : చిగురుమామిడి

మండలంలోని రామంచ గ్రామ పరిధిలోని మోయతుమ్మెద వాగులో ఎఫ్ టిఎల్ పేరిట ఇసుక తవ్వకాలు ఆపాలని రామంచ గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి జిల్లా కలెక్టరుకు మంగళవారం ఫిర్యాదు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పైలెట్ ప్రాజెక్టు లోయర్ మానేర్ డ్యామ్ సీల్ట్ పూడిక తీసే కార్యక్రమాన్ని చేపట్టి కాంట్రాక్టరుకు అప్పగించిందని కానీ సదర్ కాంట్రాక్టర్ డ్యాం అంతర్భాగంలో సీల్ట్ ఇసుక పూడిక తీయాల్సి ఉండగా తమ గ్రామ శివారు పరిధిలోకి చొచ్చుకొని వచ్చి ఇసుక తవ్వకాలు చేస్తున్నారని ఆ ప్రక్రియ వెంటనే ఆపాలని కోరారు.ఇసుక తవ్వకాలు చేపట్టడం ద్వారా తమ గ్రామ రైతుల వ్యవసాయ బావుల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత మార్చి నెలలో బావుల్లో నీరు మూడు మీటర్ల లోతులో ఉన్నాయని ఏప్రిల్ నెలలో 8 మీటర్ల లోతు వరకు నీటి మట్టం తగ్గిందన్నారు.ఈ అక్రమ



ఇసుక తవ్వకాలతో తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉందని వేసవిలో గ్రామ ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.సంబంధిత ఇరిగేషన్,రెవెన్యూ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని,తమ గ్రామ పరిధి వాగులోని ఇసుక తవ్వకాలు నిలిపివేయాలన్నారు.

# వృద్ధురాలికి చేయూత



## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

భీంగల్ వాస్తవ్యురాలు జంబుక రాజలింగు (55) రాజన్న రాజన్న ఆలయానికి వచ్చి అక్కడ ఏడుస్తూ కూర్చున్న ఆమెను హోంగార్డు పద్మ గమనించి ఆవిడ వద్ద నుండి వివరాలు తీసుకుని జంబుక రాజలింగు అనే ఆవిడను వృద్ధాశ్రమానికి పంపించాలని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి సమాచారం అందించడంతో ఆవిడను వేములవాడ పట్టణ పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లి వారి అనుమతితో ఓబులాపురం లోని అమ్మ అనాథ శరణాలయనికి పంపించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఎస్ఐ శ్రీనివాస్, హోం గార్డు పద్మ పాల్గొన్నారు.




# పోలీసులా ..అంటే ఎవరు?

### చట్టాలు అంటే ఏంటివి ?

### పగలు స్త్రీ నిర్భయంగా తిరిగినప్పుడే అసలైన స్వాతంత్రం అని బహుశా మహాత్మగాంధీ బ్రతికుంటే అనేవారేమో

వాస్తవం : రాజేంద్రనగర్

పోలీసులా అంటే ఎవరు చట్టాలు అంటే ఎట్లా ఉంటాయో తెలియదన్నట్లుగా కొంతమంది పోకిరీలు చేసే వెకిలి చేష్టలు ఉన్నాయని జనాలు మండిపడుతున్నారు. ఎందుకంటే నగరంలో రోజురోజుకు దాడులు, ఘర్షణలు, చైన్స్ స్నాచింగ్లు ఇతర రాత్రా నేరాలు పెచ్చిమీరు పోతున్నాయి. బైక్ లపై స్టాంట్లు చేస్తూ మరికొంతమంది రెచ్చిపోయి పోలీసులకే సవాల్ విసురుతున్నారు. ఎందుకంటే వీరిలో ఎవరికి పోలీసులంటే భయం లేదు, సమాజం పట్ల గౌరవం, చట్టాల పట్ల భక్తి లేదు. ఆ ఏముందిలే పట్టుకుంటే కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేస్తారు అనే ధోరణితో పైశాచిక ఆనందం పొందుతూ ప్రవర్తిస్తున్నారు. తాజాగా మణికొండ అల్కాపూర్ టౌన్షిప్ లో అత్యంత వికృతమైన ఘటన వెలుగులోకి వచ్చింది. సాధారణంగా మహిళలపై దాడులు, చైన్స్ స్నాచింగ్లు గురించి వినే ప్రజలకు ఇప్పుడు ఊహించని వింతలు వినాల్సి వస్తుంది. రోడ్డు నెంబర్ నాలు



గు లోని ప్రణతి ఇషా అపార్ట్మెంట్ సమీపంలో తన చిన్నారితో కలిసి స్కూల్ నుండి ఇంటికి తిరిగి వస్తుంది. అదే సమయంలో ఒక టీనేజ్ బాలుడు అత్యంత నీచంగా ప్రవర్తించి ఆమె దుస్తులను పైకి ఎత్తి వికృత చేష్టలకు పాల్పడ్డాడు. అనంతరం అక్కడి నుండి పారిపోయాడు. ఇదంతా అక్కడ ఉన్న సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయింది. మహిళల ఆత్మగౌరవానికి పట్టపగలే భరోసాలేని అత్యంత దయనీయ స్థితిలో మహిళలు నగరంలో బతుకుతున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి మానసిక రోగులైన పోకిరిలకు తప్పు చేస్తే శిక్షలు ఉంటాయని తెలిసే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణి పేరుకేనా..?

**సమస్యల పరిష్కారంలో విఫలమవుతున్న సిఎంసి యంత్రాంగం**

**హైడ్రా తరహా చర్యలే పలితాలు ఇస్తున్నాయి అంటున్న ప్రజలు**

**వాస్తవం: శేరిలింగంపల్లి మే 19 :**

సైబరాబాద్ పరిధిలోని సిఎంసి (సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్)లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన ఈ వేదిక ప్రస్తుతం కేవలం ఫిర్యాదులు స్వీకరించే ప్రక్రియగానే మిగిలిపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మాదాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి సర్కిళ్లలో ప్రజలు చేస్తున్న ఫిర్యాదులకు సరైన పరిష్కారం దొరకడం లేదని ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు, అనుమతులకు విరుద్ధంగా కొనసాగుతున్న భవనాలు, ఆక్రమణలు, రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య సమస్యలపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్న ప్పటికీ అధికారులు కేవలం నోటీసులు జారీ చేయడానికే పరిమితమవుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కొన్నిచోట్ల పనులను "నోటీసుల" పేరుతో తాత్కాలికంగా నిలిపివేసి, కొన్ని రోజుల తర్వాత మళ్లీ యథావిధిగా కొనసాగనివ్వడం జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం వల్లే సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు వచ్చి చూస్తారు..నోటీసులు ఇస్తారు... కానీ చివరకు నిర్మాణాలు మళ్లీ కొనసాగుతాయి అని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఎంసి కమిషనర్ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం మార్పు కనిపించడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అక్రమ నిర్మాణాల విషయంలో కఠిన చర్యలు లేకపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజావాణి ద్వారా ఫిర్యాదులు ఇచ్చినా పరిష్కారం కనిపించడం లేదని, కానీ హైడ్రా (హైడ్రా) వంటి ప్రత్యేక సంస్థలు రంగంలోకి దిగినప్పుడు మాత్రం అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. హైడ్రా తరహాలో ప్రత్యేక అధికారాలు, నేరుగా అమలు చేసే విధానం ఉంటేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని అభిప్రాయపడుతున్నారు. నోటీసులు ఇవ్వడం కాదు.. ఆక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. హైడ్రా లాగా వేగంగా స్పందించే విధానం అవసరం అని పలువురు స్థానికులు చెబుతున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదులు పెండింగ్లో పడిపోతుండగా, హైడ్రా తరహా చర్యల్లో మాత్రం ఫలితాలు కనిపిస్తున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. సైబరాబాద్ పరిధిలో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు, పరిష్కారం కాని ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి స్వయంగా స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రజావాణి వ్యవస్థను మరింత బలోపేతం చేసి, హైడ్రా తరహా ప్రత్యేక అధికారాలను సంబంధిత విభాగాలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదుకు నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజావాణి అంటే ప్రజల సమస్యలకు పరిష్కారం రావాలి.. కానీ ప్రస్తుతం అది కేవలం ఫిర్యాదుల నమోదు కార్యక్రమంగా మారిపోయింది అని పలువురు విమర్శిస్తున్నారు. ప్రజావాణి వంటి ప్రజా సమస్యల పరిష్కార వేదికలు ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఫిర్యాదులు నమోదు చేసిన తర్వాత వాటిపై అమలు దశలో నిర్లక్ష్యం చోటుచేసుకుంటే ప్రజలకు శ్రీ ప్రభుత్వ యంత్రాంగం పై విశ్వాసం తగ్గిపోతుంది. ముఖ్యంగా అక్రమ నిర్మాణాల విషయంలో కఠిన చర్యలు లేకపోవడం వల్ల పట్టణ ప్రణాళిక దెబ్బతినే ప్రమాదం ఉంది. హైడ్రా తరహా సంస్థలు వేగంగా స్పందించి ఫలితాలు చూపుతున్న నేపథ్యంలో, అదే విధమైన అమలు శక్తి ప్రజావాణి వ్యవస్థకూ అవసరమని పట్టణాభివృద్ధి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఫిర్యాదులపై పారదర్శక చర్యలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, బాధ్యులపై చర్యలు ఉంటేనే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు.

# ఆర్టీసీ బస్‌ను స్వయంగా డ్రైవింగ్ చేస్తూ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

## ఆర్టీసీ బస్సులతో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలో మంగళవారం గ్రామం ప్రజల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్ సర్వీస్ ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా బస్ డ్రైవింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలను రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని, మండుతున్న ఎండల్లోనూ కష్టపడి పనిచేస్తున్న కూలీలకు ధైర్యం చెప్పి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అనంతరం రైతు కూలీలకు ఒఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణి చేశారు.గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలకు ఈ బస్ సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్వయంగా ఆర్టీసీ బస్సును నడిపి అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. ప్రజలతో మమేకమై సాధారణ వ్యక్తిలా వ్యవహరించిన ఎమ్మెల్యేను గ్రామస్థులు అభినందించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మలకుంట పూడికతీత పనులు ప్రారంభం



వాస్తవం : మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనిలో భాగంగా తుమ్మలకుంటలో మట్టి పూడికతీత పనులను గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం సోమవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.కుంట నుండి తీసిన సారవంతమైన మట్టిని రైతులు తమ పొలాలకు ట్రాక్టర్లలో తరలించుకుంటున్నారు.ఈ మట్టి వేయడం వల్ల పొలాలకు సారం పెరిగి పంట దిగుబడులు బాగా వస్తాయని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ ద్వారా గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు కూలీలకు పని దొరుకుతోందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరదాసు శ్రీలత, వార్డు మెంబర్లు మేక కనకయ్య, అత్తూరి పద్మ, సిద్దులు పాల్గొన్నారు. ఉపాధి హామీ కూలీలు దాదాపు 210 మంది ఈ పనుల్లో పాల్గొన్నారు. కుంటలో పూడిక తీయడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరగడంతో పాటు భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని అధికారులు తెలిపారు.

# జీవితాంతం పోరాడిన యోధుడు సుందరయ్య

## 41వ వర్ధంతి సందర్భంగా సీపీఎం నాయకులు ఘన నివాళులు




వాస్తవం : మద్దూరు

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సీపీఎం మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వెట్టిచాకిరి, అన్యాయం, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన సుందరయ్య, ఆ భావజాలంతోనే కమ్యూనిస్టు పార్టీలో చేరి దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన మొదటి వ్యక్తి అని కొనియాడారు.తనకున్న ఆస్తులను భూమిలేని నిరుపేదలకు,దళితులకు పంచిన గొప్ప త్యాగమూర్తి అని,ప్రజాశక్తి పత్రికను ప్రారంభించారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొదటి కమ్యూనిస్టు ఎమ్మెల్యేగా,ఎంపీగా గెలిచి పార్లమెంటుకు సైకిల్‌పై వెళ్లిన నిరాడంబరుడని గుర్తుచేశారు.సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి షఫీ,మండల కమిటీ సభ్యులు వేల్పుల విజయ్,బెజాడి మల్లారెడ్డి,అల్ల రమేష్, నాయకులు పిడిశెట్టి సాయిలు,మల్లేశం,రాజు,చంద్రం,మహేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# దూల్మిట్ట విద్యార్థులకు ఐ ఫౌండేషన్ ప్రతిభా పురస్కారం

## రవీంద్రభారతిలో ఎంపీ చామల చేతుల మీదుగా సత్కారం



వాస్తవం : దూల్మిట్ట

దూల్మిట్ట ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో 560కి పైగా మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డిని ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలో ఘనంగా సత్కరించారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఐ ఫౌండేషన్ చైర్మన్ సుతారపు రవీందర్ విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఐ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారం-2026కు ఎంపికైన తుజాలపురం రమ్య, బత్తిని వర్షిని, తుషాలపురం రక్షితలను ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.దూల్మిట్ట ప్రభుత్వ పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించడంతో పాటు డివిజన్‌లోనే అత్యధిక మార్కులు సాధించడం పట్ల వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అద్భుత ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలను, రైతులను కలిసి కష్ట,సుఖాలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





వాస్తవం : రామగుండం

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామంలో మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఉపాధి హామీ కూలీలను, రైతులను కలిసి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. మండుతున్న ఎండలను లెక్క చేయకుండా ట్రాక్టర్ నడుపుకుంటూ నేరుగా కూలీలు పని చేస్తున్న ప్రాంతానికి చేరుకుని వారితో ఆప్యాయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం రైతులతో వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు, నీటి వసతి తదితర అంశాలపై చర్చించారు.అనంతరం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, టోపీలు పంపిణీ చేశారు. కూలీల ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గ్రామానికి వచ్చి తమ సమస్యలు తెలుసుకోవడం పట్ల కూలీలు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.